క్లుప్తంగా

బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



ర్యాలీలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్

దండేపల్లి: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దండేపల్లిలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. బైక్‌లతో ర్యాలీ తీయగా, నాయకులు జాతీయ జెండాలను చేతపట్టుకుని భారత్‌మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం దండేపల్లిలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్మీజవాన్ దంపతులకు సన్మానం



సన్మానిస్తున్న బీజేపీ నేతలు

బెల్లంపల్లి: అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని చైనా సరిహద్దులో విధులు నిర్వహిస్తున్న ఆర్మీ జవాన్ పృథ్వీరాజ్ దంపతులను స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని రాంజీగోండు విద్యార్థి ఆవాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ సన్మానించారు. ఆర్మీజవాన్ సేవలను కొనియాడారు. అదేవిధంగా ఉద్యోగ విరమణ చేసిన ఇ.సువర్ణను సన్మానించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్గం తిరుపతి, కార్యదర్శి కె.గోవర్ధన్, నాయకులు రాజులాల్ యాదవ్, శ్రావణ్, శీతల్ తదితరులు పాల్గొన్నారు.

అనభేరి ప్రభాకర్‌రావు జయంతి



నివాళులర్పిస్తున్న నాయకులు

పాతమంచిర్యాల: రజాకార్ల ఆకృత్యాలపై పోరు సాగించిన పోరాటయోధుడు అనభేరి ప్రభాకర్‌రావు జయంతిని జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద శుక్రవారం నిర్వహించారు. జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జయంతి, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు కర్రె లచ్చన్న, కనుకుట్ల మల్లయ్య, భీంసేన్, నల్ల నాగేంద్రప్రసాద్, చంద్రమౌళి, శివతేజ, కమలాకర్, సురేందర్ చారి, జనార్దన్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



చెక్కులు అందిస్తున్న సురేఖ

మంచిర్యాలరూరల్(హాజీపూర్): వేంపల్లిలో గల మంచిర్యాల గార్డెన్స్‌లో శుక్రవారం నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు డీసీసీ అధ్యక్షురాలు సురేఖ శుక్రవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 44 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 283 మందికి రూ.1.59 కోట్ల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. లక్సెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్‌చంద్, ఆర్టీఏ సభ్యుడు అంకతి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వేధింపులకు గురిచేస్తే చర్యలు

మంచిర్యాలఅర్బన్: ఆకతాయిల ఆటకట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షీటీమ్ కర్తవ్యమని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని షీటీమ్ సభ్యులు పేర్కొన్నారు. స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్‌నేరాల గురించి వివరించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన షీటీమ్‌ను సంప్రదించాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100కు ఫిర్యాదు చేయాలన్నారు. షీటీం సభ్యులు శ్రవణ్, జ్యోతి, వసతిగృహం ఇన్‌చార్జి కుమారస్వామి పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

శ్రీరాంపూర్: యువత విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్ తెలిపారు. శ్రీరాంపూర్‌లోని విశ్వశాంతి హైస్కూల్‌లో డ్రగ్స్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. డ్రగ్స్ రహిత సమాజం లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఉన్నత లక్ష్యాలు నిర్దేశించి వాటి సాధన కోసం కృషి చేయాలన్నారు. పాఠశాల సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్



మంచిర్యాలలో జెండావిష్కరిస్తున్న డీసీసీ అధ్యక్షురాలు సురేఖ



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు

ఎగిరిన మువ్వన్నెల జెండా

- జిల్లాలో 'స్వాతంత్య్ర' వేడుకలు
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శన

79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పోలీసుస్టేషన్లు, విద్యా సంస్థలు, గ్రామ పంచాయతీలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు. చిన్నారులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. పలుచోట్ల వారి సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. స్వాతంత్య్రం కోసం పోరాడి అసువులు బాసిన సమరయోధులను పలువురు స్మరించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్

- బెల్లంపల్లిలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సబ్ కలెక్టర్ ఐఈఎస్‌ఎస్‌డీ మనోజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబర్చిన పోలీసు, రెవెన్యూ, శాఖల అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఏఎంసీ ఏరియాలోని క్యాంపు కార్యాలయం, సుభాష్‌నగర్ బస్తీ, పట్టణ కాంగ్రెస్ కార్యాలయం, భవిత డిగ్రీ కళాశాల, కాల్‌టెక్స్ ఏరియా తదితర చోట్ల ఎమ్మెల్యే గడ్డం వినోద్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.
- మంచిర్యాల ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మంచిర్యాలలోని గాంధీపార్కులో, కార్పొరేషన్ కార్యాలయాల్లో కమిషనర్ సంపత్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నివాసం వద్ద డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు నివాసం వద్ద, మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ఆర్‌ఎంవో భీష్మ జాతీయ జెండాలు ఎగురవేశారు.
- నస్పూర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, నస్పూర్ కాలనీలోని బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, సీసీసీ కార్నర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, షిర్కే సెంటర్‌లో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేణ శంకర్, శ్రీరాంపూర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చెల్ల విక్రమ్, సీసీసీలోని పద్మశాలి సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు చిలగాని బొడ్డయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- మంచిర్యాల టీఎన్జీవోస్ భవన్‌లో జాతీయ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు శ్రీహరి ఆవిష్కరించారు.
- కాంట్రాక్టు కార్మికుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీనగర్‌లోని అనాథ, వృద్ధాశ్రమంలో జాతీయ జెండాను రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ కె. భాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు.
- ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని అధ్యక్షుడు చిప్పకుర్తి ఐలయ్య, కార్యదర్శి వెంకటేశ్ ఆవిష్కరించారు.
- మంచిర్యాల ఎస్సీ వసతి గృహంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్‌గౌడ్ మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం జెండా ఆవిష్కరించారు. హస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కుమారస్వామి విద్యార్థులు పాల్గొన్నారు.
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా జెండా ఆవిష్కరించారు.
- ఆర్టీసీ డిపోలో మేనేజర్ శ్రీనివాసులు మువ్వెన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డుల పత్రాలను అందించారు. అసిస్టెంట్ డిపో మేనేజర్‌శ్రీలత, ఎంఎఫ్ సధాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.
- మంచిర్యాలలోని యూనివర్సల్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ వి. వినయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు. బ్యాంకు సీఈవో కేవీఎస్‌ఎన్ మూర్తి, డైరెక్టర్లు కేఎస్‌ఎం రావు, జె.శ్రీదేవి, జి.రాజలింగు, కె.రత్నం, కె.సుశీల, ఎస్ భాగ్యలక్ష్మి, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.
- జిల్లా సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు అనిత, ప్రధాన తపాలా కార్యాలయంలో అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ లక్ష్మినర్సయ్య, సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆటో జేఏసీ ప్రణాళిక చైర్మన్ గాజుల ముఖేష్‌గౌడ్ జాతీయ జెండావిష్కరించారు. చార్వాక ట్రస్టు భవన్‌లో కాంగ్రెస్ సేవా దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలకంఠేశ్వర్ రావు జెండా ఎగురవేశారు.
- నెన్నెలలోని లోటస్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాతో ఆటో స్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.



టీఎన్జీవోస్ భవన్‌లో..



మంచిర్యాల ఎస్సీ వసతి గృహంలో..



మంచిర్యాల జెడ్పీ కార్యాలయంలో..



జెండా వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ మనోజ్



వేమనపల్లిలో..



కన్నెపల్లిలో..



కోటపల్లిలో..



దండేపల్లిలో..



లక్సెట్టిపేటలో..



సీపీఐ జిల్లా కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న బ్యాంకు చైర్మన్ వినయ్‌కుమార్



మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో..



నస్పూర్: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు



జన్నారం: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి



మంచిర్యాల నగరపాలక సంస్థ కార్యాలయంలో..



తాండూర్: త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న తహసీల్దార్ జ్యోత్స్న



క్యాతనపల్లి మున్సిపాలిటీలో జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్ రాజు



వంద మీటర్ల జాతీయ పతాకంతో విద్యార్థుల ర్యాలీ



చెన్నూర్ కోర్టులో జెండా ఎగురవేస్తున్న మెజిస్ట్రేట్ రవి



చెన్నూర్ మున్సిపల్ కార్యాలయంలో..



చెన్నూర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద..



భీమారం ఎంపీడీవో కార్యాలయంలో..



కాసిపేటలో..



హాజీపూర్ ఎంపీపీ కార్యాలయంలో..

సంక్షిప్త వార్తలు

20న వాహనాల వేలం

చెన్నూర్: చెన్నూర్ ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈ నెల 20న ఉదయం 11 గంటలకు కార్యాలయ ఆవరణలో వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ హరి తెలిపారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని సూచించారు.

వాటర్ డిస్పెన్సరీ అందజేత

దండేపల్లి: మండలంలోని శ్రీరాములపల్లె ప్రాథమిక పాఠశాలకు లక్సెట్టిపేట మండలం తిమ్మాపూర్‌కు చెందిన తన్నీరు శ్రీనివాస్ రూ.9వేల విలువ చేసే వాటర్ డిస్పెన్సర్‌ను శుక్రవారం అందించినట్లు హెచ్‌ఎం లక్ష్మణచారి తెలిపారు. గూడెం ఉన్నత పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులకు గ్రామ మాజీ ఎంపీటీసీ మోహన్ డిక్షనరీలు అందించారు.

విద్యార్థికి నగదు పురస్కారం

చెన్నూర్: పది ఫలితాల్లో టాపర్‌గా నిలిచిన చెన్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని మౌనికను పట్టణానికి చెందిన స్వర్గీయ రిటైర్డ్ ఉపాధ్యాయుడు పులి ప్రభాకర్‌రావు స్మారకార్థం ఆయన కుమారులు కిశోర్‌కుమార్ శుక్రవారం రూ.10 వేల నగదు పురస్కారం అందించారు. రిటైర్డ్ పీఈటీ కారెంగుల రామయ్యతో అందించారు. గత 20 ఏళ్లుగా పాఠశాల టాపర్‌కు నగదు పురస్కారం అందజేయడం అభినందనీయని ఉపాధ్యాయులు తెలిపారు.

గడువు పొడిగింపుపై హర్షం

నెన్నెల: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల గడువును ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించడంపై నెన్నెల పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేశ్, డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నెన్నెలలో వారు మాట్లాడారు. బ్యాంకుల అభివృద్ధికి ఈ గడువు పొడగింపు ఎంతగానో దోహదపడుతుందన్నారు.

కుర్చీల వితరణ

వేమనపల్లి: మండలంలోని కేతన్‌పల్లి పాఠశాలకు గ్రామానికి చెందిన బొద్దున బాపూజీ రూ.10 వేల విలువ చేసే కుర్చీలు అందజేశారు. హెచ్‌ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయురాలు లావణ్య, ప్రత్యేక అధికారి పవన్‌కుమార్, ఎస్‌ఎంసీ చైర్మన్, తల్లిదండ్రులు ఉన్నారు.

సరుకుల పంపిణీ

భీమిని: కన్నెపల్లి మండలంలోని సాలీగాం పీపీ రావు ప్రాజెక్ట్ నీటితో ముంపునకు గురైన బాధితులకు కాంగ్రెస్ నాయకులు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలతో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింగారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామాంజనేయలు శుక్రవారం సరుకులు అందజేశారు. మాజీ జెడ్పీటీసీ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రాకేశ్‌శర్మ, కోఆప్షన్ సభ్యుడు అంకూస్, నాయకులు పాల్గొన్నారు.

మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో..

మందమర్రిరూరల్: మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఔట్ సోర్సింగ్ శానిటరీ సిబ్బందికి కమిషనర్ తుంగపిండి రాజలింగు శుక్రవారం నూనె, సబ్బులు, కాస్మోటిక్ సరుకులు అందించారు. మున్సిపల్ డీఈ సుమతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సమీర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ గోపికృష్ణ ఉన్నారు.

పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

లక్సెట్టిపేట: మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాఘవేంద్ర ఆర్‌కే పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. కృష్ణుడు, గోపికల వేషధారణతో చిన్నారులు ఆకట్టుకున్నారు. వారితో ఉట్టి కొట్టించారు. ప్రిన్సిపాల్, టీచర్లు పాల్గొన్నారు.

పశువులను రోడ్లపైకి వదిలితే చర్యలు

తాండూర్: రాత్రివేళ పశువులను రోడ్లపైకి వదిలితే యజమానులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై కిరణ్‌కుమార్ హెచ్చరించారు. బోయపల్లి గ్రామంలో శుక్రవారం స్థానికులతో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో బోయపల్లిలోని జాతీయ రహదారిపై పశువుల కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. యజమానులు తప్పనిసరిగా పశువులను ఇంటి వద్ద కట్టేసుకోవాలని సూచించారు. మాజీ ఎంపీపీ శ్రీదేవి, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశం, నాయకులు శ్రీరాములు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గనులపై పంద్రాగస్టు వేడుకలు

శ్రీరాంపూర్: సింగరేణిలో శుక్రవారం పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం జీఎం ఎం.శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మాట్లాడారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధిస్తేనే కంపెనీ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం కంపెనీ 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని పెట్టుకుందన్నారు. దీన్ని సాధన కోసం ప్రతి ఉద్యోగి కంకణ బద్ధుడై పని చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఏరియాలో ఎంపిక చేసిన 19 మంది ఉత్తమ ఉద్యోగులను జీఎం దంపతులు సన్మానించారు. గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి షేక్ బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్‌రెడ్డి, ఇన్‌చార్జీ ఎస్‌ఓటుజీఎం ఏవీ రెడ్డి, ఏజీఎం(ఫైనాన్స్) బీభత్సా, ఎస్సార్పీ ఓసీపీ పీఓ చిప్ప వెంకటేశ్వర్లు, ఏజెంట్లు శ్రీధర్, రవికుమార్, డీజీఎంలు అనిల్ కుమార్, రాజన్న, రక్షణ అధికారి విజయకుమార్, సీనియర్ పీఓ కాంతారావు పాల్గొన్నారు.

- కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్నర్‌లోని నర్సయ్య భవన వద్ద ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కె.వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచి కార్యదర్శి షేక్ బాజీసైదా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వాతంత్య్ర ఉద్యమంలో అమరులైన వారికి నివాళులర్పించారు. నాయకులు కిషన్ రావు, కొమురయ్య, చంద్రమోహన్, అఫ్రోజ్ ఖాన్, లచ్చన్న, నర్సింగరావు, లక్ష్మణ్, రాజకుమార్ పాల్గొన్నారు.
- శ్రీరాంపూర్‌లోని హెచ్‌ఎంఎస్ కార్యాలయం వద్ద, ఆర్కే 7 గనిపై ఐఎన్టీయూసీ ఆధ్వర్యాన, కృష్ణ కాలనీలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో హెచ్‌ఎంఎస్ యూనియన్ అధ్యక్షుడు తిప్పారపు సారయ్య, నాయకులు సత్యనారాయణ, దుర్గం లక్ష్మణ్, రాజేంద్రప్రసాద్, అనిల్ కుమార్, సందీప్, అనిల్, ఐఎన్టీయూసీ నాయకులు మెండ వెంకటి, అశోక్, శ్రీనివాస్ వెంకటేశ్‌గౌడ్, రౌతు సత్యనారాయణ, ఫాస్టరేట్ స్టీవార్డ్ వినయ్ ప్రశాంత్ పాల్గొన్నారు.



ఏఐటీయూసీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు



జెండా ఎగురవేస్తున్న మందమర్రి జీఎం దేవేందర్

మందమర్రిరూరల్: మందమర్రి జీఎం ఆఫీస్ ఆవరణలో జీఎం దేవేందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఉత్తమ కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు అలరించాయి. అధికారులు, ఏఐటీయూసీ యూనియన్ ప్రతినిధులు ఉద్యోగులు పాల్గొన్నారు.

జైపూర్: ఎస్టీపీపీ వద్ద ఈడీ చిరంజీవి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కాసిపేట: మండలంలోని గట్రావుపల్లి పంచాయతీలో సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శి తనూజకు శుక్రవారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ భవనం ఏర్పాటు, సబ్‌సెంటర్ భవనం త్వరలో పూర్తి చేసి వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్నారు. తడి పొడి చెత్తను ట్రాక్టర్‌తో తరలించాలని, గట్రావుపల్లి వాటర్‌షెడ్ కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి చేయాలని కోరారు. గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామపటేల్ అర్క జైతు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

భీమారం: స్థానిక 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా శనివారం అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శంకర్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

మంచిర్యాల : 9010299065, 9951602823

Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

తిరుపతి, ACO - 7997958206
మంచిర్యాల: సల్మాన్‌ఖాన్ - 7995855506
బెల్లంపల్లి: విజయ్ ప్రకాశ్ - 9440208447
చెన్నూర్: తిరుపతి, ACO - 7997958206
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899